రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

### దేశంలో ఎక్కడా లేని విధంగా

# తెలంగాణలో సంక్షేమ పథకాలు

**-3వ సారి సిఎంగా కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం**

**-మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి**



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబర్ 18ప్రభాతవార్త**

దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఈ సారి ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి మూడవ సారి ముఖ్యమంతిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని రాష్ట్ర సమాచార, పౌరసంభంధాలు, గనులు, భూగర్భ జలాల శాఖామంత్రి పట్నం నరేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల్లో పట్నం నరేందర్‌రెడ్డి విజయంపై నాయకులకు దిశా, నిర్దేశం చేశారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు పట్నం నరేందర్‌రెడ్డిని కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేసి ఈ సారి భారీ మోజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో గడిచిన నాలుగున్నర ఏళ్లలో రూ.500కోట్ల నిధులతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అభివృద్ధి చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కొడంగల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించడంతో విరివిగా నిధులు మంజూరీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అంటేనే గ్రూపులు, తగాదాలతో సతమతమైయ్యే ఆ పార్టీ మునిగిపోయే నావలాంటిదని, ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. 6 గ్యారెంటీలంటూ తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులు ముందుగా అధికారంలో ఉన్న కర్నాటక రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ఉనికి కోసమే కాంగ్రెస్ పార్టీ పాకులాడుతున్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణాలో సంపదను పెంచుతూ సీఎం కేసీఆర్ ప్రజలకు పంచుతున్నారని సీఎం కేసీఆర్ మేనీఫెస్టో చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు దిమ్మ దిరిగిందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి పథకం టెండర్‌ల ప్రక్రియలో ఉందని, పథకం ద్వారా రానున్న రోజుల్లో నియోకవర్గానికి 1లక్ష49వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కొడంగల్‌తో పాటు పరిగి, తాండూర్, వికారాబాద్, చేవేళ్ళ తదితర నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్ని రంగాల్లో వెనుబడిన కొడంగల్ నియోజవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అనునిత్యం ప్రజల మధ్యే ఉంటూ అడిగినవి, అడగనివి కూడా మంజూరీ చేస్తుండడంతో ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పట్నం నరేందర్‌రెడ్డికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, గతంలో కంటే ఈసారి ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని జోస్యం చేప్పారు. సమావేశంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ అద్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, పకీరప్ప, సాయిలు, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది అందుబాటులో ఉంటారు

**-జిల్లా అధికారి భారతి హోళికేరి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

భాతర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జిల్లాలో జరగనున్న శాసన సభ ఎన్నికలకు సంబందించిన ఫిర్యాదుల కొరకై రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకాలన్ నందు మంగళవారం కంట్రోల్ రూమ్ నెంబర్ 040 23238545ను ఏర్పాటు జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ భారతి హోళికేరి మాట్లాడుతూ...కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. రిజిస్ట్రార్ ఏర్పాటు చేసి వచ్చిన ఫిర్యాదులను రికార్డు చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023కు సంబందించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జవహర్‌నగర్ కంపును తొలగిస్తాం

**-టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**

**-కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్‌ను గెలిపించే బాధ్యత సుధీర్‌రెడ్డిదే**

**-మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేరికతో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఫుల్‌జోష్**



ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.



ప్రతాప సింగారంలో మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద కార్యకర్తల సందడి.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కస్తామని టీపీసీసీ అధ్యక్షుడు స్థానిక పార్లమెంటు సభ్యుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారం గ్రామానికి మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డిల చేరికల సందర్భంగా బుధవారం విచ్చేశారు. స్వయంగా టీపీసీసీ నేత మాజీ ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసి కాంగ్రెస్ పార్టీలోకి సుధీర్‌రెడ్డిని, ఆయన తనయుడు జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డిని ఆహ్వానించారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్యే సోదరుడు స్థానిక ఎంపీటీసీ మలిపెద్ది వెంకట్రామిరెడ్డిలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సుధీర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక సందర్భంగా జరిగిన సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ మేడ్చల్ నియోజవర్గ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ గెలుపు బాధ్యతను సుధీర్‌రెడ్డికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఆయన సేవలను ఎల్‌బీ. నగర్, ఉప్పల్, కుతుల్బాపూర్ నియోజకవర్గాల్లో వినియోగించుకుంటామని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అతిపెద్ద సమస్య అయిన జవహర్‌నగర్ డంపింగ్‌యార్డును ఇక్కడి నుండి తరలిస్తామని అన్నారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలు తెచ్చి భూముల విలువలు పెంచుతామని అన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక సందర్భంగా కార్యకర్తల తాకిడితో జన సంద్రంగా మారిన మాజీ ఎమ్మెల్యే నివాసం**

మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతాడని ప్రచారం జరగడంతో బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే అనుచరులు, అభిమానుల రాకతో ఆయన నివాసం సందడిగా మారింది. ఉన్నట్టుండి మాజీ ఎమ్మెల్యే పార్టీ మారడంతో కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందనలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాగానే సీఎం సీఎం అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ముఖ్యుల్లో స్థానిక ఎంపీటీసీ ఎం. వెంకట్రామిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, బోడుప్పల్‌కు చెందిన అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీటీసీ రాపోలు రాములు, ఉప సర్పంచ్ అబేదా బేగం, ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ భర్త బొక్కా ప్రభాకర్ రెడ్డి, కొండాపూర్‌కు చెందిన కొంతం బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేశ్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ బాషగల్ల సంజయ్ గౌడ్, అవుశాపూర్ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దొంకెని శంకర్ గౌడ్, ప్రతాప సింగారంకు చెందిన పలువురు వార్డు సభ్యులతో పాటు మేడ్చల్ నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్రె రాజేశ్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ, ఉప సర్పంచ్ సిహెచ్. గీత, పార్టీ నాయకులు కట్టా జనార్దన్ రెడ్డి, పి. ప్రభాకర్ గౌడ్, బండ్లగూడ నగేశ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మామిండ్ల ముత్యాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అనూహ్యామైన పథకాలతో కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం : మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్18 (ప్రభాతవార్త) :**

దేశంలోనే ఏ రాష్ట్రం ప్రశేశపెట్టని పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో భాగంగా బుధవారం మేడ్చల్ నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలో 44వ జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్‌కు ప్రత్యేక స్థానం ఉందని ఇక్కడ 11 మున్సిపాలిటీలు, మూడు కార్పోరేషన్లు, 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయని అన్నారు. అందులో 90 శాతం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే ఉన్నారని ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని ఇంటింటికి తీసుకెళ్లామని తాము చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తే అత్యధిక మెజార్టీతో గెలుస్తామని అన్నారు. నియోజకవర్గంలో స్వంత నిధులతో 110 దేవాలయాలు నిర్మించడమే కాకుండా ప్రతి గ్రామంలో రోడ్లు, కుల సంఘ భవనాలు నిర్మించామన్నారు. గుండ్లపోచంపల్లిలో 1100 కుటుంబాలు పట్టాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వారికి వెంటనే పట్టాలను మంజూరు చేయాలని అన్నారు. శామీర్‌పేట చెరువును టూరిస్ట్ స్పాట్‌గా మార్చడానికి రూ.40 కోట్లు మంజూరు చేయాలన్నారు. మేడ్చల్ పట్టణం నగరానికి దగ్గరలో ఉండడంతో ఎంతో మంది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వలసలు వస్తున్నారని తద్వారా కాలనీలు పెరుగుతున్నాయని అన్నా రు. నూతనంగా ఏర్పడే కాలనీలకు అన్ని వసతులు కల్పించాలంటే ప్రభు త్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అంతకు ముందు జగిత్యాలలో జరిగిన సభకు హాజరై మేడ్చల్‌కు హెలికాప్టర్‌లో మేడ్చల్‌కు రాగాఆయనకు మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా నాలుగు గంటలకు వస్తారనుకున్న ముఖ్యమంత్రి సమయానికి రాకపోగా రెండు గంటలు ఆల స్యంగా రావడంతో అంతవరకు ఆట పాటలతో అలరించారు. నేడు తెలంగాణ అన్నపూర్ణగా మారిందంటే కేసీఆర్ చలవే అని అన్నారు. ప్రతి ఇంటి గడప గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచి రూపాయి పని చేయలేదని డబ్బులు పెట్టి పీసీసీ పదవి కొన్నాడని ఇప్పుడు డబ్బులకు సీట్లు అమ్ముకుంటున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేక్, ఎమ్మెల్సీ మదుసుదన చారి, మల్కాజీగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మరి రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీ మహేందర్ రెడ్డి, నవీన్, దేశపతి శ్రీనివాస్, గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం చైర్మెన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు నారెడ్డి నందారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దర్గ దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, జడ్పీటీసీ అమ్మగారి శైలజ విజయానంద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ జడ్పీటీసీ జైకే శైలజాహరినాథ్, మేయర్లు మేకల కావ్య, జక్కా వెంకట్ రెడ్డి, నాయకులు వీర్లపల్లి రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, సురేష్ రెడ్డి, రణదీఫ్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఎన్నికల్లో డబ్బు, మద్యం అక్రమ రవాణాపై పటిష్ట నిఘా

**-జిల్లాలో 7 అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల ఏర్పాటు**

**-రూ.73లక్షల నగదు, 1300 వందల లీటర్ల మద్యం సీజ్**

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**



చంద్రకల్ చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

**కొడంగల్, అక్టోబర్ 18ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం రవాణాను నివారించేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి (ఐపీఎస్) తెలిపారు. బుధవారం ఆయన కొడంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటుతో ఎక్కడికక్కడా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 7 అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో పాటు మరో అదనంగా 8 చెక్‌పోస్టులను ఏర్పాటుతో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా అక్రమంగా తరలిస్తున్న రూ.73లక్షల నగదుతో పాటు 1300 లీటర్ల మద్యంను సీజ్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇప్పటివరకు 243 వెపన్స్‌ను డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కమీషన్ ఆదేశాలను పాటించాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల సభల నిర్వహణకు గాను సువిధ యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని, అలాగే ఎక్కడైనా ఎన్నికల నియామావళి ఉల్లంఘనల ఫిర్యాదులపై సీ-విజిల్ యాప్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సీఐ రాములు, ఎస్సైలు పాల్గొన్నారు.

## శ్రీధనలక్ష్మి అవతారంలో వాసవిమాత దర్శనం



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో పూజలకు హాజరైన కాటన్‌మిల్లు మేనేజర్‌ను సన్మానిస్తున్న రాంమోహన్‌గుప్త

**ఆమనగల్లు, అక్టోబర్18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా భక్తిశ్రద్దల మధ్య అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. గురువారం నాటికి ఉత్సవాలు నాల్గువ రోజు శ్రీవాసవిమాత శ్రీధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. నిత్యపూజలు, లలిత పారాయణం చేశారు. మహిళలు, పురుషులు, చిన్నారులు అధిక సంఖ్యలో ఉత్సవాలలో హాజరైనారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షిస్తూ భక్తులు ఎక్కడ అసౌకర్యానికి గురికాకుండా తగిన చర్యలు చేపడుతున్నారు. ఆలయ పూజారులు శీనయ్య, దినేశ్‌శర్మ, గురూజీల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిత్య పూజలు, ప్రత్యేక పూజలు గావించారు. ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు నిర్వహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ట్రస్టీ ఉపాధ్యక్షుడు బికుమాండ్ల పాండయ్యగుప్త, ప్రధానకార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మగుప్త, కోశాధికారి బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, పాపిశెట్టి రాము, కొట్ర మల్లేశ్, వర్తక సంఘం అధ్యక్షుడు కండెపాండురంగయ్య, కండె లింగయ్య, మేడిశెట్టి శ్రీధర్, కొర్పి వెంకటయ్య, నర్సింహ్మగుప్త, మంచుకొండ విష్ణువర్దన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంకు చేరుకున్న స్వరూప పాదయాత్ర

**మహేశ్వరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మహేశ్వరం మండల కేంద్రంలోకి స్వరూప పాదయాత్ర బుధవారం చేరుకుంది. లాఛలూరు గేటు నుండి తుమ్మలూరు గేట్ నుండి మహేశ్వరం గేట్ నుండి తుక్కుగూడ నుండి బాలాపూర్ కేంద్రానికి పోవడం జరిగింది. మహేశ్వరం నుండి మందకృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలికారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పెంటనోల నరసింహ మాదిగ ఎంఎస్పి కన్వీనర్ రావుగాళ్ల బాబు మాదిగ, జిల్లా నాయకులు రవిమాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు గంటగల్లా ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం అధ్యక్షులు శేఖర్ మాదిగ, జగన్‌మాదిగ, రాకేష్ మాదిగ, రాజు మాదిగ, అశోక్ మాదిగ, గణేష్ మాదిగ, చంద్రయ్య మాదిగ, అర్జున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**-తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బీఆర్ఎస్**

**-ప్రజల గుండె చప్పుడు తెలిసిన మహానేత కెసిఆర్**

**-సామాన్యులకు అండగా ఆసరా పెన్షన్లు**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి



మంత్రి సబితారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకుల దృశ్యం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తుక్కుగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి సబితారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి జరగాలంటే మరో సారి ముఖ్యమంత్రిగా కేసిఆర్‌ను గెలిపించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంచార్జీలుగా ఉండి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, పెద్ద ఎత్తున జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు, 20 బస్తీ దవాఖానాలు 14కోట్లతో కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. బంజారాల పేరుమీదనున్న బంజారా హిల్స్‌లో వారికి బెడ్‌రూమ్‌లు కడితే అందులో 1500 డబుల్ బెడ్‌రూమ్‌లు సరూర్‌నగర్, ఆర్కేపూరం డివిజన్‌లోని పేదలకు దక్కాయని, మరో 500 స్థానిక కోటా కింద వచ్చాయన్నారు. మిగితా 33వేలు పక్కా నియోజకవర్గ ప్రజలకు డ్రా ద్వారా కేటాయిస్తే ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా బిజెపి నేతలు విష ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణలో అభివృద్ధి లేదని అంటున్న రాజ్‌నాథ్‌సింగ్ గచ్చిభౌలి నుండి వస్తూ విదేశాలకు దీటుగా తయారైన తీరును చూసి ఆశ్చర్యం వేసిందన్నారు. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులు కేంద్రం పైసా ఇవ్వకున్న నిర్మించింది కనిపించటం లేదా ఆని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విలువ లక్షకోట్లు లేకున్నా అవినీతి లక్షకోట్లు అని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒకవేయి రూపాయలకు మించి పెన్షన్‌లు ఇవ్వటం లేదని, తెలంగాణలో 2వేల నుండి వికలాంగులకు 4వేల వరకు పెంచి ఇస్తున్నట్లు, రాన్ను కాలంలో 5 నుండి 6వేల వకరు పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒకవేయి రూపాయలకు మించి ఇవ్వటం లేదని, గుజరాత్‌లో 750 మాత్రమే ఇస్తున్నారని, మాతో పోటీ పడతారా, తెలంగాణ లాగా రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రంలో ఇస్తారా అని మంత్రి ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే తెలంగాణ మీద దండయాత్ర చేస్తున్నారని, కళ్యాణలక్ష్మి, షాది ముభారక్, కేసిఆర్ కిట్ లాంటి పథకాలు మీరు అదికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేస్తారా అని ఆన్నారు. అమరులు సిరిపురం యాదయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఇంటి జాగా ఇచ్చి, విగ్రహం ఏర్పాటు చేసి, క్రీడామైదానానికి పేరు పెట్టి గౌరవించినట్లు తెలిపారు. గ్యాస్ ధర రూ.400 నుండి 1200 పెంచి, మహిళలకు వంటింటి కష్టాలు తెచ్చి మళ్ళి ఏ మొహం పెట్టుటొని వస్తున్నారని బిజెపి నాయకులను ప్రశ్నించారు. రూపాయలు 400కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని తెలిపారు మోడి ఏటా ఇస్తామన్న 2కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అన్నారు. పేదల కోసం మరో లక్ష ఇల్లు నిర్మిస్తామన్నారు. స్వంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి కింద రూ.3లక్షలు, ఇంటి స్థలాలు, పట్టాలు అందించనున్నట్లు తెలిపారు. మహిళలకు 3వేలు ప్రతినెల ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని ఇది ఎంతో గొప్ప కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి ధీమా కేసిఆర్ రూ.5లక్షల బీమా అన్నారు. సామాన్యుల అభ్యున్నతి లక్ష్యంగా ప్రజలందరూ సమానంగా ఎదగాలని కేసిఆర్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందన్నారు. శంషాబాద్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600కోట్లతో మెట్రో ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించారని తెలిపారు. మీ కోసం మీలో ఒకరిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి బాద్యతతో పనిచేస్తా.. ఆశీర్వదించి మహేశ్వరం ఎమ్మెల్యేగా మరోకసారి గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నాయకులు మంత్రి సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాలు నిర్వహించాలి

**-కార్యకర్తలకు పిలుపు**

**రంగారెడ్డి ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదారాబాద్, హిమాయత్ నగర్, ముఖ్దూమ్ భవన్‌లో బుధవారం సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యదర్శి నివేదిక సమర్పించారు. ఈ సందర్బంగా కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ...గ్రామ స్థాయి నండి మండల, జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాల్సిన తక్షణ అవసరం ఉందని, ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా ఉద్యమాలను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలలో తన పునాదిని నిరంతరం విస్తరించుకోవచ్చునని అన్నారు. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోనేందుకు సిపిఐ సంకల్పాన్ని రెట్టింపు చేయడం, బలమైన ప్రజా పోరాటాలను ఆవిష్కరించడం ద్వారానే ముందుకు సాగగలుగుతామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమరశీల పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, ఒరుగంటి యాదయ్య, సయ్యద్ అప్సర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, ప్రభులింగం, టి. రామకృష్ణ, జంగయ్య, శ్రీను, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివరావు.

# మేడ్చల్ నియోజకవర్గంలో వేడెక్కిన రాజకీయం?

-ఒకే రోజున ఓ వైపున సిఎం కెసిఆర్ సభ

-మరో వైపున టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పర్యటన..

-బిఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి




.మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరుగగా పాల్గొన్న ఎమ్మెల్సీ,పార్టీ జిల్లా అధ్యక్షులు శంభీపూర్‌రాజు, తదితరుల దృశ్యం



ఘట్‌కేసర్ మండలంలోని ప్రతాపసింగారంకు టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి విచ్చేసి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డిలతో చర్చించి ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలో వారిని చేర్పించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 18, ప్రభాతవార్త**

మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయం మరింత వేడెక్కింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయం మరింత రగులుతుంది. బుధవారం మేడ్చల్ నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ పరిధిలో సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ జరగటం, మరో వైపున టిపిసిసి అధ్యక్షులు,ఎంపి ఎ.రేవంత్‌రెడ్డి పర్యటించటం మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తంగ మారినట్లు చెప్పవచ్చు. మేడ్చల్ నియోజకర్గంకు బిఆర్ఎస్ టికెట్ ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి ఖరారు అయి ఎన్నికల ప్రచారం కూడ ప్రారంభించటం జరిగింది. ఇక మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్)కు ఖరారు జరిగిన సంగతి తెలిసిందే. ఇక మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి గెలుపు కోసం సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించి బిఆర్ఎస్ శ్రేణులను ఉత్తేజపర్చటం జరిగింది. భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి బిఆర్ఎస్‌ను మరో సారి గెలిపించాలని సిఎం కెసిఆర్ సూచించటం జరిగింది. ఇదీ ఇలా ఉండగ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులను ఏకం చూస్తూ, పలువురు నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించటానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వయంగ ప్రత్యేక శ్రద్ద పెట్టి ఘట్‌కేసర్ మండలంలోని ప్రతాపసింగారంకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధీర్‌రెడ్డి నివాసంకు నేరుగా రేవంత్‌రెడ్డి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో, ఆయన కుమారుడు జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలతో వారి నివాసంలో కాంగ్రెస్‌లో చేరటానికి ముందుగా చర్చలు రేవంత్‌రెడ్డి జరిపి కాంగ్రెస్ పార్టీలోకి వారిని ఆహ్వానించినట్లు స్పష్టం అయింది. సుధీర్‌రెడ్డి, శరత్ చంద్రారెడ్డిలు వారి అనుచరులు కలిసి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుటానికి నిర్ణయించారు. ఇక ఆ వెంటనే ఎట్టకేలకు మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, ఆయన కుమారుడు జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి కూడ కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా వారికి వేసి కాంగ్రెస్‌లో పార్టీలోకి ఆహ్వానించారు. అయితే మేడ్చల్‌లో కాంగ్రెస్ విజయం కోసం కాంగ్రెస్ నాయకులను ఏకం చేస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితిని బట్టి స్పష్టం అవుతుంది. ఏది ఏమైనా మంత్రి మల్లారెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించటానికి ప్రత్యేక శ్రద్ద చేపట్టినట్లు స్పష్టం అవుతుంది. రేవంత్‌రెడ్డి తో పాటు మేడ్చల్ అభ్యర్థి, టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రాపోలు రాములు కూడ పాల్గొన్నారు. ఇక మేడ్చల్ ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి కూడ గత మూడు నెలల నుంచి నియోజకవర్గంలో పర్యటనలు చేసి స్వంత నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టటం, వాటితో పాటు పలు ఆలయాలను నిర్మాణం చేయటం,మరమ్మతు పనులు చేయించి ప్రజల్లో విస్తృతంగ పర్యటించటం జరిగింది. ఇక ఎన్నికల కోడ్ రావటంతో వారి పర్యటనలకు బ్రేక్ పడి ఇక పార్టీ రాజకీయ కార్యక్రమాలను,పార్టీ సమావేశాలను నిర్వహిస్తు అందరిని ఎన్నికల ప్రచారానికి సిద్దం చేస్తున్నారు. ఓ వైపున బిఆర్ఎస్, మరో వైపున కాంగ్రెస్ పార్టీ కూడ పార్టీ నాయకులను ఉత్తేజ పర్చటానికి వారు వేరువేరుగా శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మాత్రం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రంగంలోకి దిగటంతో రాజకీయం మరింత వేడెక్కిందని స్పష్టంగ చెప్పవచ్చు. ఇదీ ఇలా ఉండగ మేడ్చల్‌లో బిజెపి నాయకులు తటస్థంగ ఉంటూ అభ్యర్థుల ఖరారు జరగక ఎదురుచూపుల్లో ఉంటూ నిరుత్సాహంలోనే బిజెపి శ్రేణులు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ప్రస్తుతం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల జోరు కొనసాగుతుందని చెప్పవచ్చు.

## కల్వకుర్తిలో గులాబీ జెండాను ఎగరవేద్దాం

**-మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**తలకొండపల్లి అక్టోబర్18,ప్రభాతవార్త :**

కల్వకుర్తిలో గులాబీ జెండాను ఎగురవేద్దామని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఉప్పల వెంకటేష్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కల్వకుర్తిలో గులాబీ జెండాను ఎగరవేసి కెసిఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు.మన పిల్లల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి జైపాల్ యాదవ్‌ను గెలిపించి కెసిఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నర్సింహ,మండల పార్టీ ప్రెసిడెంట్ శంకర్,పార్టీ వర్కింగ్ చంద్రశేఖర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనుకు పరామర్శ

**తలకొండపల్లి అక్టోబర్18,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమల్ల శ్రీను అనారోగ్యంతో పక్షవాతం కారణంగా కొద్ది రోజులు బాధపడుతు న్నాడు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారికి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం చెప్పారు. వారికి అన్ని విధాలుగా ఉండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహేమాన్,గౌతురెడ్డి విజయ్ కుమార్ రెడ్డి,కట్టుమల్ల మధు,పెరుమల్ల శ్రీరాములు,అశ్వ బాలరాజు,రాజు గుప్తా,గోవర్ధన్ గౌడ్,లక్కమల్ల ప్రశాంత్,చాలిచీమలు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ



**తలకొండపల్లి అక్టోబర్18,ప్రభాతవార్త :** నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన 5లక్షల ఆయుష్మాన్ భారత్ కార్డులను బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రవి గౌడ్,బిజెవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ ,ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్,శక్తి కేంద్ర ఇంచార్జీ దుగ్గపురం కుమార్,ఉప అధ్యక్షుడు సత్యంచారి,వెల్జాల్ సహాయ ఇంచార్జ్ శ్రీశైలం గౌడ్,బూత్ అధ్యక్షుడు శ్రీను ముదిరాజ్,బూత్ ప్రధాన కార్యదర్శి గణేష్ ముదిరాజ్, శ్రీను, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొందుర్గు, అక్టోంబర్ 18, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రానికి చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఉన్నతికై అందరు కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. పార్టీలో చేరిన వారిలో దయ్యాల శ్రీశైలం, శేఖర్, ప్రశాంత్, నర్సయ్య గూడెం శ్రీశైలం, పర్వతాలు, డి.వెంకటేష్, ఎన్.మల్లయ్య, చిన్న మల్లయ్య, దయ్యాల చంటి, బోయ శివ, బోడంపాటి శివ, ఊరడి శివ, టి.రాజు తదితరులు ఉన్నారు.

## కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్

**- శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ జి.పాండురాంగారెడ్డి**



మాట్లాడుతున్న శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ జి.పాండురాంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్ ఉంటుందని శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ జి.పాండురాంగారెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలోని శ్రీదత్త ఇంజనీరింగ్ కళాశాలలో క్యాప్ జెమిని,ఎక్సిడియస్,ఏఐఎంఎల్,ఏఐ టెక్నాలజీస్,3జి హెచ్ఆర్ సర్వీసెస్ వంటి కంపనీలు ప్రాంగణ నియామకలు చేపట్టాయి.ఈ కార్యక్రమంలో ఆ కళాశాల చైర్మెన్ జి.పాండురంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ...ప్రముఖ కంపెనీలు విద్యార్థుల వద్దకే వచ్చి ఉద్యోగావకాశాలు కల్పించడం గొప్పవిషయమన్నారు.విద్యార్థులు మంచిగా చదివి ఉన్నతమైన స్థానంలో ఉన్నప్పుడే తల్లిదండ్రులకు, చదివిన కళాశాలకు మంచి గౌరం దక్కుతుందన్నారు.చదువు పూర్తియిన వెంటనే కంపనీల చెట్టూ తిరగకుండా కళాశాలలో ఉన్నప్పుడే జాబ్ మేలాలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.విద్యతోపాటు వృత్తి నైపుణ్యాలు నేర్చుకోవాలని తద్వార మరింత ఉన్నతమైన అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపనీలు విద్యార్థుల నుంచి దరఖాస్తులు తీసుకొని ఇంటర్వ్యూలు నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ విభవ్ రెడ్డి,డీన్ అకాడమిక్స్ డాక్టర్ అచ్చుతరావు,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు,డా॥సింథల్ కుమార్,నాగరాజు తదితరులున్నారు.

## కందుకూరు డిఎల్‌పిఓగా శ్రీకాంత్‌రెడ్డి

**కందుకూరు, అక్టోబర్ 18. ప్రభాతవార్త :**

కందుకూరు డివిజన్ డిఎల్‌పిఓగా బుస్సు శ్రీకాంత్‌రెడ్డి బుధవారం పదవీ బాద్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కందుకూరు డివిజన్ డిఎల్‌పిఓ గా బాధ్యతలు నిర్వహించిన అమ్రుత బదిలీపైన చేవెళ్ళ డివిజన్‌కు వెల్లగా చేవెళ్ల డివిజన్ డిఎల్‌పిఓ గా పనిచేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి బదిలీపైన కందుకూరు డివిజన్‌కు వచ్చారు. బుధవారం కందుకూరు డివిజన్‌పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు విశేష స్పందన



మాడ్గులలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మాడ్గుల, అక్టోబర్18, ప్రభాతవార్త:**

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో హామీలను విస్మరించకుండా తప్పకుండా అమలు చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీల స్కీమ్‌లకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని, సంచలనాత్మకమైన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పార్టీ విజయానికి దోహదపడుతుందని వారు తెలిపారు. మాడ్గుల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఘన విజయం సాధిస్తారన్నారు. అక్టోబర్ 21న మాడ్గుల మండల కేంద్రంలోని వైకెఆర్ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిలు అన్నారు. సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిలు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగయ్య, సూదిని శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాములు, మాజీ సర్పంచ్ యాదయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ దేవయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వలసలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**కొత్తూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటి పథకాల ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు గొంగాళ్ల హరినాథ్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తూర్ మండలంలో ఇన్ముల్‌నర్వ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీ నుండి యువకులు భారీగా చేరారు. కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు గొంగాళ్ల హరినాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెంటనోళ్ల గణేష్ ఆధ్వర్యంలో హరినాథ్‌రెడ్డి కార్యాలయంలో 30మంది పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ వల్లే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం 6పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. పథకాల ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు ఎక్కరగల్ల క్రిష్ణ, పెంటనోళ్ల శ్రీశైలం, కుక్కోల్ల ప్రసాద్, కుక్కోళ్ల శ్రీరాములు,కుక్కోళ్ల అంజనేయులు, పెంటనోళ్ల శేఖర్, తీగాపురం యాదగిరి, మనోహర్, పెంటనోళ్ల నరసింహ, కుక్కోళ్ల సురేందర్, కుక్కోళ్ల జంగయ్య, కుక్కోళ్ల రాజు, కుక్కోల్లా రాజ్‌కుమార్, పెంటన్నోళ్ల జంగయ్య, చంద్రశేఖర్, ఎర్రోళ్ల రా జు, పెంటనోళ్ల రాజ్‌కుమార్ నందు, బైండ్ల ఆశోక్, బైండ్ల మహేందర్, కర్రోళ్ల ఆశోక్, బబ్లూ, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పోలెపల్లిలో విజయవంతమైన ఆరోగ్య శిబిరం



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సునీత

**ఆమనగల్లు, అక్టోబర్18, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు ఉచితంగా పొందారు. వైద్యులు సునీత నేతృత్వంలో సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు. గ్రామ ఎంపీటీసీ దోనాదుల కుమార్, లాలయ్యలు హాజరైనారు. సంచార వైద్యశాల వాహనం గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో అన్ని గ్రామపంచాయతీలకు వెళ్ళి ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే పోలెపల్లి గ్రామంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ అందరికీ అవసరమని డాక్టర్ సునీత తెలిపారు.

# ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్లిన గులాబీ శ్రేణులు



శామీర్‌పేట ఉమ్మడి మండలం నుంచి సిఎం కెసిఆర్ సభకు తరలివెళ్లిన గులాబి శ్రేణుల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త :** మేడ్చల్ నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ కేంద్రంలో జరిగిన సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పలు గ్రామాల నుంచి మున్సిపాల్టీలోని పలు గ్రామాల నుంచి వాహనాల్లో పెద్ద ఎత్తున గులాబి శ్రేణులు తరలివెళ్లారు. బుధవారం సాయంత్రం జరిగిన సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ మేడ్చల్ ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండలాలు, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పోరేషన్లలోని వివిధ గ్రామాల నుంచి వార్డుల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లి పాల్గొనటం జరిగింది. శామీర్‌పేట ఉమ్మడి మండలం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలతో పాటు, తూంకుంట మున్సిపాల్టీలోని గ్రామాలకు,వార్డులకు చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు పలు వాహనాల్లో తరలివెళ్లారు. శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో జరిగిన సభకు వెళ్లారు. పాఠశాలలకు సెలవులు కావటంతో ప్రైవేట్ స్కూల్,కళాశాల బస్సులను ఆయా గ్రామాల నుంచి ఏర్పాటు చేసి గులాబిశ్రేణులను, మహిళలను సభకు పెద్ద ఎత్తున తరలించారు. సిఎం కెసిఆర్ సభకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మేడ్చల్ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పోచారం మున్సిపల్ నుండి తరలివెళ్లుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** మేడ్చల్‌లో బుధవారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పోచారం మున్సిపల్ నుండి బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. పోచారం మున్సిపల్‌లోని 18 వార్డుల నుండి ఆపార్టీ నాయకులు, కౌన్సిలర్లు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి కేసీఆర్ సభకు జనాన్ని తరలించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు. గత పదేండ్లుగా బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే మంత్రి మల్లారెడ్డిని గెలిపిస్తాయని అన్నారు. సీఎం సభకు మున్సిపల్ నుండి దాదాపు 2500 మందిని తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైయస్ చైర్మన్ నానవత్ రెడ్యా నాయక్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్ కురుమ, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి బాలేశ్ కురుమ, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, బి. హరిప్రసాద్‌రావు, నాయకులు నర్రీ కాశయ్య, ఆకిటి బాల్‌రెడ్డి, అబ్బవతి నర్సింహ, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వీ శ్రీనివాస్, మహిళలు, అనుబంధ సంస్థ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీదుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు



హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత ఉత్సవ విగ్రహం వద్ద పూజలు చేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు దంపతులు, పాల్గొన్న భక్తులు, తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త**

హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల చౌరస్తా వద్ద శ్రీవన దుర్గ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు శ్రీదుర్గామాత ఉత్సవాల విగ్రహం వద్ద శరన్నవరాత్రి సందర్భంగ తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు దంపతులు పూజలు చేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల చౌరస్తా వద్ద శ్రీవనదుర్గ కమిటీ ఆధ్వర్యంలో 7వ వార్షికోత్సవం శ్రీదుర్గామాత ఉత్సవ విగ్రహం వద్ద చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. దీనిలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ఏర్పాటు చేసి ప్రారంభించారు. భక్తులు,పలువురు నాయకులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీదుర్గామాత అమ్మవారు ప్రజలను సంతోషంగ ఉంచాలని అంతా మంచి జరగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# జిల్లాలో ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు



బోగారం హోలీమేరీ కళాశాలలో శాసనసభ ఎన్నికల గురించి అధికారులకు సలహాలు,సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు

**కీసర, అక్టోబరు18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబందించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అన్ని రకాలుగా అవసరమైన పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు ఈ విషయంలో అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించి అన్ని రకాలుగా ఎన్నికలకు సిద్దమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు.బుదవారం మండలంలోని బోగారం గ్రామంలో హోలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్నికలకు సంబందించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్,స్ట్రాంగ్ రూం, కౌటింగ్ కేంద్రాలను జిల్లా అదనపు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య,డిజిపి జానకి.ఐదు నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీ లించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు శాసనసభ నియోజకవర్గాలకు సంబందించిన కౌంటింగ్ గదులను స్వయంగా వెళ్లి కలియదిరిగి అందులో ఉన్న ఏర్పాట్లు ఎలా ఉన్నాయనే వివరాలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు.అలాగే కళాశాలలో చేసే ఏర్పాట్లపై అధికారులు వివరాలను చూపించగా అందుకు సంబందించి కొన్ని సలహాలు,సూచనలు చేసి పూర్తి స్దాయిలో ప్లాన్లు తయారు చేయాల్సిందిగా ఆదే శించారు.ఆయా గదుల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు.రాష్ట్ర శాస నసభ ఎన్నికలకు సంబందించి కళాశాలలో అవసర మైన చోట సీసీ కెమెరాలు.బ్యారికెడ్లు,పార్కింగ్ వసతులు కల్పించాలని ఈసందర్బంగా అధికారులకు సూచించారు.డిస్ట్రిబ్యూ షన్ నుంచి మొదలుకుని ఓట్ల లెక్కింపు, స్ట్రాంగురూం, ఎన్నికలు ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై తెలియ జేశారు.అలాగే ఎన్నికల సమయంలో అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించాలని ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చూడాల్సిందిగా తెలిపారు. దీనిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ఎన్ని కలకు సబంధించి సిబ్బందిని పూర్తి స్దాయిలో ఎన్నికల విధుల్లో వినియోగించుకోవాలని సిబ్బందికి ఏమాత్రం కొరత లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 18, ప్రభతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సంస్కృతి కళాశాలలో బుధవారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను అద్భుతంగా చేశారు. విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఆటపాటలతో సందడి చేశారు. సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, జానపద పాటలు, తెలంగాణ సాంస్కృతిక రంగంలో బతుకమ్మ చారి త్రాత్మకతను వివరిస్తూ పాటుల పాడారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని కళాశాల డైరెక్టర్ ఎం. రమాకాంత్‌రెడ్డి తెలిపారు.



సంస్కృతిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు

## ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

### -ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల డిమాండ్

**తాండూరు టౌన్ అక్టోబర్18,ప్రభాతవార్త :** ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రజాసంఘాల,విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం ఆర్టీసి సమ్మె లో భాగంగా నాడు ఉద్యమంలో పాల్గొని ,ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని,కార్మికుల హక్కులను కాపాడాలని ఉద్యమం లో ముందుండి ఆర్టీసి సంక్షేమ కోసం ఉద్యమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రప్ప,టిజెఎసి నాయకులు సోమశేఖర్,పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,విద్యార్థి నాయకులు దీపక్ రెడ్డిలపై కేసులు నమోదు చేశారు.దీనిలో భాగంగా బుధవారం తాండూరు పట్టణంలోని మేజిస్ట్రేట్ కోర్టుకు హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఉద్యమకారులపై అణిచివేత,నిర్బంధాలు ఎక్కువైపోయాయని ,ప్రశ్నించే గొంతుకులను రకరకాల కేసుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేధించడం మొదలు పెడుతుందని ఇది సరైన విధానం కాదని,ఉద్యమాలను నిర్బంధాలతో ,కేసులతో ఆపలేరని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో ప్రజా హక్కులు,విద్యార్థుల హక్కులు,ఎస్సి,ఎస్టీ,బిసి మైనార్టీ హక్కుల కోసం ప్రజల సంక్షేమ కోసం నిరంతరం పోరాడుతూ నిలబడతామని తెలిపారు.ఇప్పటికైనా ప్రజాసంఘాల నాయకులపైన విద్యార్థి సంఘాలపైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని లేదంటే రేపు జరగబోయే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### -సీఐ రామకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రామకృష్ణ

**ధారూర్ అక్టోబర్18,ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ధారూర్ సిఐ రామకృష్ణ,ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం ధారూర్ పోలీస్ స్టేషన్‌లో పలు రాజకీయ పార్టీ నాయకులు,యువజన సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు...ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు ఎలాంటి విభేదాలు లేకుండా ప్రచారాలు చేసుకోవాలన్నారు.ఎన్నికలు సజావుగా సాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భువనేశ్వర్,పలు గ్రామాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా రెగొండి నగేష్



నగేష్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శిగా రెగొండి నగేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బుదవారం రెగొండి నగేష్‌కు నియామకపత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ బలోపేతానికి అలుపెరుగని కృషిచేయాలని అన్నారు. రానున్న ఎన్నికల లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని, అట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, మండల సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయాలని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వినతి



రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సాబెర్

**పెద్దేముల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయాలంటు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి మండల మైనార్టీ అధ్యక్షుడు సాబెర్ విన్నవించారు. ఈ మేరకు బుదవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సాబెర్ మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని అన్నారు. అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ఆయన వెంట అబ్దుల్ అష్రఫ్, ఎండి సోహేల్, ఎండి షంషీర్ తదితరులు ఉన్నారు.

## తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**కొడంగల్,అక్టోబర్18,ప్రభాతవార్త :** కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో తిరుపతిరెడ్డి సమక్షంలో కోస్గి మండలం లోధిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కండువాకప్పి కాంగ్రెస్‌పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కోస్గి మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌పార్టీలో చేరిన నాయకులు.

# ఎన్నికల నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలి

- -ఎన్నికల యంత్రాగానికి అన్ని పార్టీల నాయకులు సహకరించాలి
- -స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి
- -సరిహద్దు చెక్‌పోస్టులో పటిష్ట నిఘాతో అప్రమత్తం
- -అధికారులకు కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు

**కొడంగల్,అక్టోబర్ 18ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్ అదేశాల మేరకు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు,అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి,జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి(ఐపీఎస్) సూచించారు.బుధవారం తెలంగాణా-కర్నాటక అంతరాష్ట్ర సరిహద్దులోని చంద్రకల ,కస్తూర్ పల్లి చెక్‌పోస్టులను పరిశీలించారు.అనంతరం స్దానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్దం చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోనే కొడంగల్ నియోజకవర్గం ప్రాధాన్యత ఉండడంతో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికార యంత్రాగానికి అన్ని పార్టీల నాయకులు సహకరించాలన్నారు.ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అభ్యర్థులు,పార్టీల నాయకులు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌ను పాటించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో 2లక్షల30 వేల ఓటర్లకు గాను 275 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలింగ్‌కు అవసరమైయ్యే ఈవీఎంలను సిద్దం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈనెల 31లోపు కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చేనెల 30న జరిగే ఎన్నికలకు సంభందించి నవంబర్ 3న నోటిఫికేషన్ వెలువడుతుందని,అదే నెల 10 వరకు నామినేషన్‌ల ప్రక్రియ ఉంటుందన్నారు.అభ్యర్దులు ఎన్నికల నిబంధనలకు లోబడి వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిధిలోని బారీకేడ్స్‌తోపాటు వివిధ వసతులతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం కొడంగల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్‌తో పాటు కొడంగల్ తహాశీల్దార్ బి.విజయ్‌కుమార్,సి.విజయ్‌కుమార్,ఎంపీడీఓ పాండు, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ, పోలీసు,అబ్కారీ శాఖల అధికారులు పాల్గొన్నారు.




కొడంగల్ తహాశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్,ఎస్పీ

### చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టాలిః కలెక్టర్

అంతరాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘాతో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌లతోకలిసి రాష్ట్ర సరిహద్దు, కొడంగల్ నియోజకవర్గంలోని చంద్రకల్ హైవేపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును క్షేత్రస్దాయిలో పరిశీలించారు.ఈ సందర్బంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతు ఎన్నికల నియమ నిబంధనల మేరకు విధులను నిర్వహిస్తూనే సరిహద్దుల్లో అక్రమంగా తరలించే మద్యం,డ్రగ్స్,డబ్బు తరలించే వాహనాలను గుర్తించే విధంగా ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీలు చేయాలని అధికారులకు సూచించారు. చెక్పఓస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా ఎన్నికల అధికారికి లింగ్ ఉంటుందని,అదేవిధంగా వీటిని ఎన్నికల కమీషన్ కూడా ఎప్పటికప్పుడు వీక్షిస్తుందని కలెక్టర్ అన్నారు.వాహనాల తనిఖీలనువిరామం లేకుండా రెగ్యులర్‌గా సీసీ కెమెరాలో రికార్డ్ అవుతున్నాయా అనేది ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.చెక్‌పోస్టుల వద్ద అనుబంధ శాఖలతో పాటు అబ్కారీశాఖ అధికారులు కూడా తప్పనిసరిగా విధుల్లో ఉండాలని తెలిపారు.చెక్పఓస్టుల వద్ద ఇప్పటివరకు ఎంత డబ్బు రికవరీ చేశారని కలెక్టర్ ఆరా తీయగా ఇప్పటివరకు రూ.8లక్షల26వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.కలెక్టర్ వెంట డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,తహాశీల్దార్ విజయ్‌కుమార్,సీఐ రాములు,ఎస్సైలు,పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ విజయం ఖాయం



సమావేశంలో పాల్గోన్న నాయకులు

**మర్పల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని జరుగబోయే ఎనికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని వికారాబాద్‌లో మాజీమంత్రి ప్రసాద్‌కుమార్ అదిక మెజార్టీతో విజయం సాదిస్తారని మండల పార్టీ అద్యక్షులు రవెందర్ అన్నారు .బుదవారం నాడు మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఎర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌మ్యానిఫెస్టో చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు కాంగ్రెస్ మ్యానిఫెస్టోను బీఅర్ఎస్ కాఫి కొటిందని అన్నారు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి అదిక మెజార్టీతో ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాని కోరారు మార్కెట్ కమిటి మాజి ఉపాద్యక్షులు రామేశ్వర్ మాట్లాడుతూ బీఅర్ఎస్‌లో అవమానాలు బరించలేక అందులో ఇముడలేక పార్టీ వదలి కాంగ్రెస్‌లో చేరామని ప్రసాద్‌కుమార్ విజమే తమలక్షమని అన్నారు మండలంలో కొండల్ రెడ్డితోనే బీఅర్ఎస్ బలపడిందని అలాంటి వ్యక్తిని కుడా అవమానించారని అతని ద్వార పార్టీలో చేరి అతనితోనే పదవులు పోందిన వారు కోండల్‌రెడ్డిని విమర్శించడం తగదన్నారు. గత ఎన్నికల్లో ఒకపార్టీలో ఉంటు ఇండిపెండెంట్‌గా పోటీచేసిన చంద్రశేఖర్ అప్పుడు బీర్ఎస్‌లో ఉన్నా పలువురు రెండు లక్షల నుండి 5లక్షల వరకు తీసుకోలేదా అనిప్రశ్నించారు గ్రామంలో 20సంవత్సరాలు కాంగ్రెస్‌లో ఉంటు పదవులు పోంది చివరికి ఇద్దరే వెల్లి బీఅర్ఎస్‌లో చేర లేదా అప్పుడు వారి వెంట ఎంత మందిపార్టీలో చేరారని అన్నారు దళిత బంధు బీసి బంధు నాయకులే పోందుతున్నారని కార్యకర్తలకు ఎందుకు ఇవ్వడంలేది అన్నారు. అందరి చిట్టాలు తమవద్ద ఉన్నాయని వ్యక్తిగతవిమర్శలు మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ విజయానికి అందరు కలసికట్టుగా పనిచేయాలని కోరారు పట్లూర్ సురేష్ మాట్లాడుతూ అక్రమంగా పలువురిపై అక్రమ కేసులు పెటించి వేదించారని అన్నారు. అసైన్మెంట్ భూమిని లాక్కొనిప్లాట్లు చేసి అమ్ముకున్న గనత ఒకరిది అన్నారు. ఈసమావేశంలో పలువురు ప్రసంగించారు నాయకులు ప్రవీన్‌రెడ్డి పస్సి అబ్రాహం సురేష్ దరంసింగ్ సురెందర్‌రెడ్డి రఫి సలీమ్ రాసన్న సురేష్ పలువురు సర్పంచ్‌లు ఎంపిటీసిలు కార్యకర్తలు పాల్గోన్నారు.

## రైతు సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తా

### -మార్కెట్ కమిటి డైరెక్టర్ మహ్మద్ ముస్తఫా



ముస్తఫాను సన్మానిస్తున్న విష్ణు అన్న యువసేన సభ్యులు

**పెద్దేముల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం తనవంతు కృషిచేస్తానని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ మహ్మద్ ముస్తఫా అన్నారు. ఇటీవల మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మహ్మద్ ముస్తఫాను బుదవారం పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, విష్ణు అన్న యువసేన సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ముస్తఫా మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుబంధు, రుణమాఫీ, రైతుభీమా పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. రైతుల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యాతను ఇస్తు తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్, బోయిని నర్సిములు, సయ్యద్, రవి, విష్ణు అన్న యువసేన సభ్యులు రవి కిరన్, నరేష్, శేఖర్, చిన్న నరేష్, నర్సిములు, అనిల్, బాల్‌రాజ్, జక్కుల రమేష్, మోసిన్, జమీర్, శ్రీకాంత్, పిల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలను చెప్పే నాయకులను ప్రజలు నమ్మరు

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎలా సాధ్యం
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

ఎన్నికలప్పుడే వచ్చి మాయమాటలు చెప్పే నాయకులను ప్రజలు ఏవరూ నమ్మే పరిస్థితి లేదని,మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నరు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఇబ్రహీంపట్నం ఎన్నికల ఇంచార్జి తీగల కృష్ణారెడ్డిలో కలిసి ఆయన పాల్గొన్నాని మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్‌కే దిక్కులేదు కాని ఎన్నికల కోసం తీసుకొచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నించారు.ఇబ్రహీంపట్నంను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సుమారు రూ.40కోట్లతో త్రాగునీటి వ్యవస్తను అభివృద్ధి చేసామన్నారు.కానీల రూపురేఖలు మారుస్తామని చెప్పారు.రూ.3కోట్లతో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు.సూమారు రూ.కోటి వ్యాయంతో బాబూ జగ్జీవన్ రావు ప్రాంగణాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.రూ.37కోట్ల వ్యాయంతో ఇబ్రహీంపట్నంలోని ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగిందన్నారు.ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదరిస్తే జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేసుకుంటామన్నారు. రోజురోజకు విస్తరిస్తున్న కాలనీలకు రోడ్లు,డ్రేనేజి వ్యవస్థను ఏర్పాటు చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు.ఇప్పటికే మున్సిపాలిటీకి అధిక నిదులు ఇచ్చామని ఎన్నికల కోడ్ ఉండటంతో పనులు మందగించాయని అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం పార్టీ శ్రేణులపై ఉందన్నారు.ఇప్పటికి అభ్యర్థులు గతిలేని పార్టీలు ముందుకు వస్తాయని వాటిని దరిదాపుల్లోకి రానివ్వకూడదని అన్నారు.ఈ ఎన్నికలను సవాలుగా తాసుకొని ముందుకు సాగాలన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షకార్యదర్శులు అల్వాల వెంకట్‌రెడ్డి,మడుపు వేణుగోపాల్,మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య, ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మెన్ సుదార్శన్‌రెడ్డి,మున్సిపాలిటీ మాజి చైర్మెన్ భరత్ ఉన్నారు.




ఇబ్రహీంపట్న మున్సిపాలిటీ బూత్ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారంటీలు

### -డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టి నాయకులు

**కుల్కచర్ల అక్టోబర్18,ప్రభాతవార్త :**

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టి ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీల పథకాలను ప్రవేషపెట్టిందని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఐలగారి కృష్ణయ్య అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆముదాలగడ్డ ప్యాటగడ్డ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ రాబోయేది కాంగ్రెస్ పార్టియేనని ప్రజలంతా కాంగ్రెస్ పార్టి గెలుపును కోరుకుంటున్నారని అన్నారు.అదికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని వారు.కరపత్రాల ద్వార ప్రజలకు వివరించారు.ప్రస్తుతం అదికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని వారు విమర్షించారు.బిసిబందు అని దళితబందు అని,మైనారిటి బందు అని ప్రజలను మోసం చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఇటువంటి కల్ల బొల్లి మాటలకు సాద్యంకాని పథకాలను చూసి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వస్తే అన్ని రకాల వర్గాలకు సమన్యాయం చేస్తుందని వారు తెలిపారు.వృద్దుల వికలాంగుల నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెసన పార్టి తీరుస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టిని ఆదరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆనందం,కాంగ్రెస్ పార్టి నాయకుడు నాగని ఆంజనేయులు, జాఫర్, బోగం రాంచంద్రయ్య,కాంగారి రవి,నర్సిములు,బాను,మురళి,కేశవులు పాల్గొన్నారు.

## పరిగి భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ గెలుపుపైనే

### -జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్‌బాబు



టిడిపి పార్టిలో చేరిన వాళ్లకు కండువ కప్పి ఆహ్వానిస్తున్న జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్‌బాబు

**కుల్కచర్ల అక్టోబర్ 18,ప్రభాతవార్త :**

ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న పరిగి నియోజకవర్గం అభివృద్ధి సాదించాలంటే తెలుగుదేశం పార్టిని గెలిపించాలని టిడిపి జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ బాబు,ఉపాద్యక్షుడు సిహెచ్ బాలముకుందం అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టి కార్యాలయంలో పెద్ద అంతారం, రాంపూర్, కామునిపల్లి,చౌడపూర్ మండలం కొత్తపల్లి గ్రామం వివిద గ్రామాలకు వివిధ పార్టీలకు చేందిన 200మంది యువకులు టిడిపిలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి అన్ని వర్గాలకు అండగా ఉంటుందని ఈ సారి పరిగి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరడం ఖాయం అని అన్నారు.ఇప్పుడిప్పుడే టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయని ఎన్నికల సమయానికి పూర్వపు తెలుగుదేశం పార్టి కార్యకర్తల అండ బడుగు బలహీనవర్గాల కృషితో అత్యదిక మెజారిటీతో టిడిపి విజయకేతనం ఎగురవేస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అద్యక్షుడు వెంకట్,రాష్ట్ర సాంస్కృత విభాగపు అద్యక్షుడు చంద్రహస్,మహమ్మదాబాద్ టిడిపి మహిళా అద్యక్షురాలు అనురాధ,చౌడాపూర్ మండల అద్యక్షుడు మాసయ్య,సీనియర్ నాయకులు మాణిఖ్యం,శ్రీశైలం,బాబు, లక్ష్మణ్,తిరుపతయ్య,మల్లేశం,నరేష్,జయవర్దన్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుదవారం కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ అద్వర్యంలో విద్యార్దులు, కళాశాల అద్యపకులు బతుకమ్మ సబరాలను ఘనంగా నిర్వహించారు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

## 15వ వార్డులో దద్దరిల్లుత్తున్న కోలాటం ఆటలు



ఉదయ్‌నగర్ కాలనీలో కోలాటం ఆడుతున్న కళాకారులు

**ఆమనగల్లు, అక్టోబర్18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని 15వ వార్డు ఉదయ్‌నగర్ కాలనీలో కోలాటమాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కోలాటం గురువు ముక్కెరి కృష్ణయ్య ఆధ్వర్యంలో కళాకారులు కోలాటమాడుతూ సందడి చేస్తున్నారు. మహిళలు, పురుషులు, చిన్నారులు కోలాటాల ఆటపాటలతో మురిపిస్తున్నారు. డిష్ చంద్రమౌళి నివాసం వద్ద 30 మంది కళాకారుల చేత నిత్యం రాత్రి 8గంటల నుండి మూడు, నాల్గు గంటలపాటు కొనసాగుతున్న ఆటలను తిలకించడానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఆట స్థలానికి తరలివస్తున్నారు. కోలాటం గీతాలతోపాటు జానపద గీతాలపై కళాకారులు వేస్తున్న స్టెప్పులు దద్దరిల్లేలా ఆకట్టుకుంటున్నాయి. దీంతో ఉదయ్‌నగర్ కాలనీ సందడితో కనిపిస్తున్నది. కోలాటమాటలు పూర్వపు కళలకు జీవం పోస్తున్నాయని చూపరులు అభినందిస్తున్నారు. కోలాటాలతో ఉదయ్‌నగర్ కాలనీ గ్రామీణ వాతావరణాన్ని సంతరించుకుందని పలువురులు తమ అభి ప్రాయాలను వ్యక్తం చేశారు. కోలాటమాటలకు మరింత ప్రాచుర్యం కల్పించడానికి దాతలు సహకరించాలని, కళాకారులను ప్రోత్సహిస్తే తప్పకుండా మరింత మంది కళాకారులను తీర్చిదిద్దతామని గురువు ముక్కెరి కృష్ణయ్య కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**బషీరాబాద్, అక్టోబర్ 18,ప్రభాతవార్త:** ఎక్మాయి గ్రామంలో ఇద్దరు మృతి చెందిన విషయం తెలుసుకున్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల అంత్యక్రియల కోసం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఎక్మాయి గ్రామానికి చెందిన నాటకారి కాశప్ప అంత్యక్రియలకు 5వేలు,కటిక అంబికా అంత్యక్రియలకు 5వేల రూపాయలను కాంగ్రెస్ నాయకులు అందించారు.

## ఎన్నికల నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

### - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**దౌల్తాబాద్,అక్టోబర్ 18,ప్రభాతవార్త:**

జాతీయ ఎన్నికల కమిషన్ ఈ నెల 9న విడుదల చేసిన షెడ్యూల్ అనుసరించి పార్టీలు,పార్టీ అభ్యర్థులు,ప్రజలందరూ విధిగా ఎన్నికల నియమాలు పాటించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర ఎన్నికల నియమావళి అమలు తీరును జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి తో కలిసి పరిశీలించారు.సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర సంబంధిత శాఖాధికారులు చేపడుతున్న తనిఖీలపై ఆరా తీశారు. కోడ్ అనుసరించి పకడ్బందీగా ఎన్నికల నియమాలు అమలు చేసేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చంద్రకల్ చెక్ పోస్ట్ దగ్గర అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ